# బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్
## ఆంధ్రప్రదేశ్ సర్కిల్

BSNLEU

సర్క్యులర్ తేది: **19-6-2008**

## యూనియన్ సభ్యత్వ క్యాంపెయిన్ జయప్రదం చేయండి!
## ప్రతి ఒక్క ఉద్యోగిని కలవండి - సభ్యులయిన వారి నుండి మరోసారి సభ్యత్వ డిక్లరేషన్‌ను, సభ్యులు కాని వారి నుండి కొత్తగా డిక్లరేషను తీసుకోండి!
## ప్రభుత్వము, మేనేజిమెంటు చేస్తున్న కుట్రని త్రిప్పికొట్టండి!

కామ్రేడ్స్!

ఏకైక గుర్తింపు యూనియన్‌గా ఉన్న మన యూనియన్ బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్‌కు మాత్రమే యూనియన్ చందా రికవరీ సౌకర్యం ఉన్నది. కానీ ఇప్పుడు గుర్తింపు లేని ఇతర అప్లికెంటు యూనియన్లకు కూడా మేనేజిమెంటు ఈ సౌకర్యం ఇచ్చింది.

మనకి గుర్తింపు లేనప్పుడు ఈ సౌకర్యం కావాలని పోరాడాము. కానీ మేనేజిమెంటు అంగీకరించలేదు. కారణం, మనకి సహకరించటం మేనేజిమెంటుకి ఇష్టంలేదు కనుక. గుర్తింపు యూనియన్‌గా తను మాత్రమే ఈ సౌకర్యం పొందాలని, గుర్తింపు లేని యూనియన్‌కు ఇవ్వకూడదని ఆనాడు గుర్తింపు యూనియన్‌గా ఉన్న ఎన్ఎఫ్‌టిఇ, మేనేజిమెంటును కోరింది. ఎన్ఎఫ్‌టిఇ, ఉద్యోగులకు వ్యతిరేకంగా మేనేజిమెంటుకి అనుకూలంగా ఉంటున్నందున మేనేజిమెంటు అందుకు అంగీకరించింది. గుర్తింపు యూనియన్‌కే ఈ సౌకర్యాన్ని పరిమితం చేసింది.

మనకి గుర్తింపు వచ్చిన అనంతరం, ఎన్ఎఫ్‌టిఇ కొత్త పాట మొదలుపెట్టింది. గుర్తింపు లేనప్పటికి తనకి కూడా ఈ సౌకర్యం ఇవ్వాలని కోరింది. గుర్తింపు లేనప్పటికి, మన ఎలయన్స్ యూనియన్లకు ఈ సౌకర్యం ఇవ్వాలని నేషనల్ కౌన్సిల్‌లో డిమాండ్ చేశాము.కానీ మేనేజిమెంటు అంగీకరించలేదు.

కానీ ప్రభుత్వం నుండి ఒత్తిడి వచ్చినందువలన మేనేజిమెంటు ఇటీవల ఇందుకు అంగీకరించింది. గుర్తింపు లేని అప్లికెంటు యూనియన్స్ అన్నింటికి ఈ సౌకర్యాన్నిస్తూ ఆర్డర్సు ఇచ్చింది. సంస్థ పరిరక్షణకు, ఉద్యోగుల డిమాండ్స్ సాధించేందుకు, ప్రైవేటీకరణ విధానాలను ప్రతిఘటించేందుకు నికరంగా పోరాడుతున్న మన యూనియన్‌కు పోటీగా ఎన్ఎఫ్‌టిఇ వంటి తమతో రాజీపడే యూనియన్లను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ విధంగా వ్యవహరించింది.

గుర్తింపులేని యూనియన్లకు ఈ విధంగా ఈ సౌకర్యం ఇవ్వటం, గుర్తింపు ఎన్నికలకి ముందు చీఫ్ లేబర్ కమీషనర్ సమక్షంలో జరిగిన ఒప్పందానికి విరుద్ధం. కాబట్టి ఇందుకు వ్యతిరేకంగా కోర్టులో కేసు వేయాలని కొందరు సలహా ఇచ్చారు. కానీ అన్ని విషయాలూ పరిశీలించిన అనంతరం మన ఆలిండియా యూనియన్ ఈ విషయంలో కోర్టుకి వెళ్ళకూడదని నిర్ణయించింది. గుర్తింపు లేనప్పుడు మనం కూడా ఈ సౌకర్యం కావాలని కోరాము. ఇంతేగాక మన ఎలయన్స్ యూనియన్లకు కూడా దీనివలన ప్రయోజనం లభిస్తుంది. కానీ మనం ఇందులో ఇమిడి ఉన్న ప్రభుత్వ వైఖరిని వ్యతిరేకిస్తున్నాము. అన్ని యూనియన్లకు, గుర్తింపు ఉన్నా లేకున్నా ఈ సౌకర్యం ఇవ్వాలనే సూత్రబద్ధ వైఖరి ప్రభుత్వానికి లేదు. ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా నికరంగా పోరాడుతున్న మన యూనియన్‌ను బలహీనపరచేందుకు, తమకి వంత పాడుతున్న ఎన్ఎఫ్‌టిఇ వంటి యూనియన్లను బలపరిచేందుకు మాత్రమే ప్రభుత్వం ఈ విధంగా చేసింది. ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ కుట్రపూరిత వైఖరిని ఖండిస్తున్నాము.

ప్రభుత్వ కుట్రని త్రిప్పికొట్టాలని, మన యూనియన్ సభ్యుల సంఖ్యను మరింత పెంచాలని, ఇందుకు మన యూనియన్ జిల్లా మరియు బ్రాంచి సెక్రటరీలు, ఇతర కార్యవర్గ సభ్యులు మరియు కార్యకర్తలు అందరూ

పట్టుదలతో పనిచేయాలని మన ఆలిండియా యూనియన్ పిలుపునిచ్చింది. ప్రతి ఉద్యోగిని కలవాలని, సభ్యులుగా ఉంటూ చందా రికవరీ అవుతున్న వారి దగ్గర మరోసారి చందా రికవరీ డిక్లరేషన్ తీసుకోవాలని, ఇప్పటివరకూ సభ్యులు కానివారి దగ్గర (యూనియన్ చందా రికవరీ కానివారు) కొత్తగా చందా రికవరీ డిక్లరేషన్‌లు తీసుకోవాలని మన ఆలిండియా యూనియన్ పిలుపునిచ్చింది. ప్రతి ఒక్కరి నుండి ఈ విధంగా తీసుకోవాల్సిన డిక్లరేషన్ ఫారం నమూనాని ఈ సర్క్యులర్‌తో పాటు పంపిస్తున్నాము.

**గమనిక:** ఈ డిక్లరేషన్ ఫారంలో *2. This is in supersession of my earlier declaration dated__________ for deduction of Union Subscription in favour of ________________________________________ అని ఉంటుంది. ఈ కాలం ఉద్దేశం (ప్రభుత్వ దురుద్దేశం) మన యూనియన్ సభ్యులుగా ఉన్నవారిని ఇతర యూనియన్ సభ్యులుగా ఉన్నవారిని ఇతర యూనియన్‌కు మారటాన్ని ప్రోత్సహించేందుకే. కాబట్టి ఈ కాలంను మన సభ్యులుగా ఉంటూ ఇప్పటికే చందా రికవరీ అవుతున్నవారుగాని, ఇప్పటివరకూ చందా రికవరీ కాకుండా కొత్తగా రికవరీ కోసం డిక్లరేషన్ ఇచ్చేవారు కానీ పూర్తి చేయకూడదు. ఈ కాలంను మినహాయించి, మిగతా కాలమ్స్ పూర్తి చేయాలి. ఉద్యోగి సంతకాన్ని ధృవీకరిస్తూ కంట్రోలింగ్ ఆఫీసర్ సంతకాన్ని చేయించాలి. బ్రాంచి సెక్రటరీ లేదా జిల్లా సెక్రటరీ సంతకం చేయాలి. **సభ్యులుగా ఉంటూ చందా రికవరీ అవుతున్న వారి నుండి ఇప్పుడు తీసుకునే డిక్లరేషన్ ఫారంలు మేనేజిమెంటుకి ఇవ్వాల్సిన అవసరం లేదు. వీటిని మన దగ్గరే ఉంచుకోవాలి.** సభ్యులుగా ఉన్న వారందరినీ బ్రాంచి సెక్రటరీలు, ఇతర కార్యవర్గ సభ్యులు మరోసారి కలిసి మన యూనియన్ విషయాలు వారితో చర్చించేందుకు ఒక సందర్భంగా మరియు మన యూనియన్‌ను బలహీనపరిచేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రని త్రిప్పికొట్టేందుకు తమ పట్టుదలని ప్రకటించే సందర్భాన్ని డిక్లరేషన్ ఫారాలను మరోసారి ఇవ్వటం ద్వారా సభ్యులందరికీ కల్పించేందుకు సభ్యులైన వారిని అందరినీ కలిసి వారి నుండి డిక్లరేషన్ తీసుకొని మన దగ్గర ఉంచుకోవాలి. **ఇప్పటివరకూ సభ్యులు కానివారిని ప్రతి ఒక్కరిని కలిసి మన యూనియన్ సాధించిన విజయాలను వివరించి వారి నుండి డిక్లరేషన్ ఫారం తీసుకొని 2వ కాలం మినహా అంతా భర్తీచేసి కంట్రోలింగ్ ఆఫీసరు మరియు బ్రాంచి సెక్రటరీ సంతకాలతో మేనేజిమెంటు (అకౌంట్స్ ఆఫీసర్, పే)కి ఇవ్వాలి.**

బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యత్వ రుసుము రూ. 15. ఇందులో సెంట్రల్ హెడ్‌క్వార్టర్స్‌కు రూ. 5, సర్కిల్‌కు రూ. 4, జిల్లాకు రూ. 6 చొప్పున అకౌంట్స్ ఆఫీసర్ పంపిస్తారు. జిల్లాకి ఇచ్చిన రూ. 6లో రూ. 3 జిల్లాకు ఉంచుకొని మిగతా రూ. 3 సంబంధిత బ్రాంచికి ఇవ్వాలి.

ఇతర యూనియన్లకు యూనియన్ చందా రికవరీ సౌకర్యం ఇచ్చినప్పటికి, వాటికి గుర్తింపు లేదు. మన యూనియన్‌కు మాత్రమే గుర్తింపు ఉన్నది. ఈ విషయాన్ని స్పష్టం చేసేందుకు, మన యూనియన్ సాధించిన విజయాలను తెలియజేసేందుకు ఒక నమూనా కరపత్రాన్ని ఈ సర్క్యులర్‌తో పాటు పంపిస్తున్నాము. ఈ కరపత్రాన్ని జిల్లా యూనియన్ తరపున ముద్రించి ప్రతి ఒక్క ఉద్యోగికి అందించాలి. 2008 జూన్ 16 నుండి 2008 జులై 15 వరకు యూనియన్ చందా రికవరీ డిక్లరేషన్స్ అకౌంట్స్ ఆఫీసర్‌కు ఇయ్యవచ్చు.

ఈ సర్క్యులర్‌ను వెంటనే అన్ని బ్రాంచీలకు పంపించి ప్రతి ఒక్క ఉద్యోగి నుండి పైన తెలియజేసిన విధంగా డిక్లరేషన్ ఫారంలు తీసుకొనే ఏర్పాటు వెంటనే చేయాలి. సభ్యత్వ క్యాంపెయిన్‌ను వెంటనే ప్రారంభించి, జులై 10లోగా పూర్తిచేసి, కొత్త సభ్యుల డిక్లరేషన్లు మేనేజిమెంటుకి ఇవ్వాలి. ప్రతి ఉద్యోగిని కలవండి. సభ్యత్వ క్యాంపెయిన్ జయప్రదం చేయండి. మన యూనియన్‌ను బలహీనపరచేందుకు ప్రభుత్వం చేస్తున్న కుట్రని త్రిప్పి కొట్టండి.

*అభినందనలతో*

**(జె. సంపత్‌రావు)**

*సర్కిల్ కార్యదర్శి*

## DECLARATION FOR DEDUCTION OF UNION SUBSCRIPTION FROM SALARY

To

The Accounts Officer,

__________________

__________________

Sir/Madam,

I, ______________________________________________**,** (Name and designation), a member of ________________________________, hereby authorize you to deduct a sum of Rs. _______________ monthly from my salary starting from the month of **January/ July**__________ (Year) as my subscription to the union and payable to my union as per the BSNL Co. Letter no. BSNL/39-6/SR/2008 dated 04th June 2008.

***2.** This is in supersession of my earlier declaration dated ____________ for deduction of union subscription in favour of ____________________________________**.**

3. I understand that opportunity to change my option will be available to me only in the month of January & July.

Yours faithfully,

(SIGNATURE)

Name ______________________

Designation _________________

Station__________ Staff No.____________________

Dated___________ Place of Posting______________

**<u>* Applicable only in respect of employee who has earlier submitted such authorization in favour of other union.</u>**

**TO BE FILLED IN BY THE CONTROLLING OFFICER**

The signature of Shri/Smt./Ms.___________________________________________ verified.

SIGNATURE OF CONTROLLING OFFICER
(EXECUTIVE LEVEL)
NAME AND DESIGNATION WITH OFFICE SEAL

**TO BE FILLED IN BY THE UNION CONCERNED**

It is certified Shri/Smt./Ms.__________________________________ is a member of our Union.

SIGNATURE OF BRANCH/DISTRICT SECRETARY
(STAMP OF THE UNION)

# బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్‌కు మాత్రమే గుర్తింపు ఉన్నది! తమకి కూడా గుర్తింపు వచ్చిందని వేరే ఎవరైనా అంటే అది అబద్ధం!!

19.12.2006న జరిగిన యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ భారీ మెజారిటీతో గెలిచింది. అనంతరం బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్‌కు 22.12.2006 నుండి 21.12.2008 వరకు ఉద్యోగుల ఏకైక ప్రతినిధిగా గుర్తింపునిస్తూ లెటరు నెం. BSNL/5-1/SR/2006/Vol.II (i), dt. 22.12.2006 ద్వారా బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటు ఆర్డరునిచ్చింది. యూనియన్ చందా రికవరీ సౌకర్యంతోపాటు ఉద్యోగుల సమస్యలపై మేనేజిమెంటుతో చర్చించే హక్కు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్‌కు మాత్రమే ఉన్నది.

గుర్తింపు లేని యూనియన్లకు యూనియన్ చందా రికవరీ సౌకర్యాన్ని ఇస్తూ మేనేజిమెంటు ఇటీవల ఆర్డర్సు ఇచ్చింది. కానీ ఈ యూనియన్లకు ఉద్యోగుల సమస్యలపై మేనేజిమెంటుతో అధికారికంగా చర్చించే హక్కు లేదు.

గుర్తింపు ఎన్నికలలో తమ ఓట్లు వేసి సహకరించినందుకుగాను లోకల్ / సర్కిల్ / నేషనల్ కౌన్సిలులో తనతో పాటు ఎఫ్ఎన్‌టిఓ తదితర ఎలయన్స్ యూనియన్ల నాయకులకు కూడా కొంత ప్రాతినిధ్యాన్ని బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఇచ్చింది. అయితే కౌన్సిల్సులో వారు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ తరఫున మాత్రమే ప్రతినిధులుగా ఉన్నారు. ఇతర యూనియన్లకు తమ యూనియన్ తరఫున కౌన్సిల్సులో ప్రతినిధులుగా ఉండే హక్కు లేదు.

కాబట్టి తమకు గుర్తింపు వచ్చిందని వేరే ఎవరు చెప్పినా అది అబద్ధం. బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్‌కు మాత్రమే గుర్తింపు వున్నది. రెండున్నర లక్షల మంది బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులలో లక్షన్నరమంది బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ సభ్యులుగా ఉన్నారు. 2008 డిసెంబరులో జరిగే యూనియన్ గుర్తింపు ఎన్నికలలో కూడా బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ గెలుపు తథ్యం.

ట్రాన్స్‌పోర్ట్ ఎలవెన్స్ పెరుగుదల, ఫుడ్ ఎలవెన్స్, రూరల్ ఎలవెన్స్, మిగతా 25 శాతం బోనస్, మెరుగైన బోనస్ ఫార్ములా, గతంలో ఎన్నడూ లేనంత ఎక్కువ బోనస్, రూ. 10,000 కనీస బోనస్, ఫ్రీ కాల్సు పెరుగుదల, సిజిఇజిఐఎస్ చెల్లింపు, ఉద్యోగులందరికీ హెచ్ఎంటి రిస్టు వాచ్, డిఓటిలో టిఎస్ఎంగా చేసి 1.10.2005 లేదా ఆ తరువాత రెగ్యులర్ అయిన వారికి ప్రభుత్వ పెన్షన్, 26 సంవత్సరాలు ఎప్పుడైతే అప్పటి నుండి బిసిఆర్ ప్రమోషన్ తదితర ఘన విజయాలెన్నింటినో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ సాధించింది. ఉద్యోగులను, అధికారులను అందరినీ జాయింట్ ఫోరం పేరుతో ఐక్యంచేసి తీవ్రంగా పోరాడి డి.ఎ. మెర్జర్ ఆర్డర్‌ను సాధించటంలో ముఖ్య పాత్ర నిర్వహించింది. ఐదు ప్రమోషన్స్ డిమాండ్ కోసం పోరాడి 31.8.2008లోగా ఈ డిమాండ్ పరిష్కరించేందుకు మేనేజిమెంటుని అంగీ కరింపజేసింది. పే ఎనామలీస్ పరిష్కారానికి అవసరమైన సూచనలను బిఎస్ఎన్ఎల్ మేనేజిమెంటుతో ఆమోదింపజేసి, డిఓటి అనుమతి కోసం పంపించేలా చేసింది. ఐదు ప్రమోషన్లు, పే ఎనామలీస్ సత్వర పరిష్కారానికి కృషి చేస్తున్నది. పది సంవత్స రాలకొకసారి బదులు ఐదు సంవత్సరాలకొకసారి వేతన సవరణకు ప్రభుత్వాన్ని అంగీకరింపజేసింది. ఇప్పుడు మేనేజిమెంటుతో చర్చలు ప్రారంభించి మెరుగైన వేతన సవరణ ఒప్పందాన్ని 1.1.2007 నుండి అమలులోకి వచ్చేలా సాధించే ప్రయత్నంలో ఉన్నది.

ఆర్థిక డిమాండ్స్ సాధించటంతోపాటు సంస్థని పరిరక్షించేందుకు బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ నిరంతరం కృషి చేస్తున్నది. జాయింట్ ఫోరం కన్వీనరుగా ఉంటూ ఉద్యోగులు, అధికారులు అందరినీ ఐక్యం చేసి, ఐక్య పోరాటాలు నిర్వహిం చింది. ఈ పోరాటాల ఫలితంగా బిఎస్ఎన్ఎల్ డిజిన్వెస్ట్‌మెంట్ ఆగిపోయింది.

డిమాండ్స్ సాధించేందుకు, సంస్థ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్న బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్‌ను మరింత బలపరచాలని, సభ్యులు కానివారు సభ్యులుగా చేరాలని కోరుతున్నాము.

అభినందనలతో...

**బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్**

**.................................టెలికం జిల్లా**

# BSNL'S CIRCULAR ON EXTENDING FACILITY OF DEDUCTION OF UNION SUBSCRIPTION TO ALL APPLICANT UNIONS

No. BSNL/39-6/SR/2008 Dated, the 4th June, 2008

To

1. **All CGMs, BSNL**
2. **DDG (CA), BSNL C.O.**

Sub: **Grant of the facility of 'Deduction of Union Subscription' to all the applicant unions in BSNL - regarding.**

Sir,

In partial modification of this office letter no. BSNL/39-3/SR/2005 dated 12th August, 2005 and subsequent clarifications issued from time to time regarding the facility of 'deduction of union subscription' in favour of the recognised representative union of non-executive employees in BSNL, it has now been decided to extend the facility of 'deduction of union subscription' to the applicant unions in BSNL, on demand. Accordingly, the following applicant unions have expressed their intention to avail of this facility with distribution of the monthly subscription in the manner indicated against each:

| S.No. | Name of the Union | Total monthly Subscription to be deducted | Distribution of monthly Subscription | | |
|---|---|---|---|---|---|
| | | | HQrs. Level | Circle Level | SSA Level |
| 1. | All India Backward Classes Telecom Employees Sanghatan<br>Qtr.No. 96, Empress Mills Colony, Bezonbagh, Nagpur-440004. | Rs. 10/- | Rs. 3/- | Rs. 3/- | Rs. 4/- |
| 2. | BSNL Association of Telecom Mechanics<br>H.No. 13-6-102/A, Kulsumpur, Karwan Hyderabad-500 067. | Rs. 10/- | Rs. 4/- | Rs. 3/- | Rs. 3/- |
| 3. | BSNL Employees Congress<br>Near Sri Kalaimagal School Campus, Alagapuram, Salem-636016 (Tamilnadu) | Rs. 10/- | Rs. 4/- | Rs. 3/- | Rs. 3/- |
| 4. | BSNL Employees Sangh<br>H.No. 8-2-14/26, Sikhara Enclave, Vaisali Nagar, Hyderabad - 500 079 | Rs. 15/- | Rs. 5/- | Rs. 5/- | Rs. 5/- |
| 5. | BSNL Mazdoor Sangh<br>T-15, Atul Grove Road, New Delhi-110001. | Rs. 15/- | Rs. 6/- | Rs. 4/- | Rs. 5/- |
| 6. | BSNL National Telecom Staff Union<br>Old Telephone Exchange Building, Connaught Place, New Delhi-110001. | Rs. 10/- | Rs. 4/- | Rs. 3/- | Rs. 3/- |
| 7. | BSNL Workers Rashtriya Union<br>D-1, Atul Grove Road, Behind Eastern Court New Delhi - 110001. | Rs. 10/- | Rs. 3/- | Rs. 3/- | Rs. 4/- |

| | | | | | |
|---|---|---|---|---|---|
| 8. | NFTE BSNL<br>C-4/1, Bangla Sahib Road (Baird Road),<br>New Delhi - 110001. | Rs. 10/- | Rs. 2.50 | Rs. 2.50 | Rs. 5/- |
| 9. | National Union of BSNL Workers (FNTO)<br>T-16, Atul Grove Road, New Delhi-110001. | Rs. 15/- | Rs. 5/- | Rs. 4/- | Rs. 6/- |
| 10. | Telecom Employees Progressive Union<br>Sree Sivam Apartments, Old No. 5/4,<br>New No. 36/4, Vellala Street, Kodambakkam,<br>Chennai - 660024. | Rs. 15/- | Rs. 5/- | Rs. 4/- | Rs. 6/- |

2. However, the union subscription in respect of the representative union, i.e. BSNL Employees Union @ Rs. 15/- per month, as notified vide this office letter No. BSNL/39-1/SR/2007 dated 6th March, 2007, shall continue to be deducted, unless otherwise modified by the employee.

3. The instructions governing deduction of union subscription are once again re-iterated for information and necessary action:-

i. Under the scheme, the facility of only monthly union subscription is extended to the applicant unions including the representative union. Under no circumstances, any other deduction, for making payment to the union(s), is permissible from the salary of non-executive employees.

ii. Non-executive employees, who wish to avail of this facility, shall have to submit an option form, as per Annexure-I, authorizing the DDO to deduct a specified amount from his salary on account of union subscription and remit the same to the union, nominated by him/her.

iii. Under this scheme, the employees shall be allowed to opt for/withdraw from the scheme or change deduction of their union subscription from one union to another twice a year only, i.e. in the months of January and July each year. For this purpose, the non-executive employees can submit their option form, duly filled in all respects, for deduction of union subscription from the month of January, to the concerned DDO during the period 16th December to 15th January and for deduction of subscription from the month of July during the period 16th June to 15th July. Applications received after these dates will not be entertained during the relevant half-year.

iv. The employees, whose union subscription is being deducted in favour of the incumbent union, i.e. BSNL Employees Union and do not with to make any change, need not submit any fresh option form.

Yours faithfully,

**(Shakeel Ahmad)**
DDG (SR), BSNL C.O.